
వేల్పూర్‌లో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వేముల


బాజిరెడ్డికి తీర్మానాన్ని అందజేస్తున్న చాంద్రాయన్‌పల్లి పద్మశాలీ సంఘ సభ్యులు

# బీఆర్‌ఎస్‌కు కుల సంఘాల సంపూర్ణ మద్దతు

## మంత్రి వేములకే మా ఓటు..

వేల్పూర్, అక్టోబర్ 29: మంత్రి ప్రశాంత్‌రెడ్డికి నియోజకవర్గంలో ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. కులాలు, మతాలకతీతంగా ఏకగ్రీవాల జోరు కొనసాగుతోంది. వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామ దేవాంగ సంఘం సభ్యులు, కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ కురుమ, యాదవ సంఘ సభ్యులు మంత్రి వేములకే మా ఓటు అంటూ అంటూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. తీర్మానం కాపీలను మంత్రి వేములకు స్థానిక మండల నాయకులకు అందజేశారు. కులసంఘాల సభ్యులకు మంత్రి వేముల ధన్యవాదాలు తెలిపారు. పలువురు క్రిస్టియన్లు మంత్రి వేములను ఆశీర్వదిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.


జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన శాపూర్ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

## మంత్రి సమక్షంలో చేరిక

సీఎం కేసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మోర్తాడ్ మండల కేంద్రం తక్కూరివాడకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ యువకులు, మిత్రాస్ యూత్ సభ్యులు, దొన్కల్ గ్రామం నుంచి హనుమాన్ యూత్ అసోసియేషన్ యువకులు కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ నుంచి కింగ్స్ యూత్, మహాశక్తి, అంబేద్కర్ యూత్, పవర్ యూత్, గల్లీ బాయ్స్, వెషన్స్ యూత్, ఈగల్ యూత్, ప్రొఫెషనల్ యూత్, లీనోస్ పవర్, షైనింగ్ స్టార్స్, వినాయక్ యూత్‌కు చెందిననవీన్, రాజు, రాజేందర్, అన్వేష్, నరేశ్, అశ్వానంద్, లడ్డు నవీన్, రఘు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 300 మంది యువకులు మంత్రి వేముల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అభివృద్ధి వైపు ఉంటామనే యువత నిర్ణయం మంచి శుభపరిణామమని, తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని మంత్రి వేముల అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కే మా మద్దతు..

మోర్తాడ్, అక్టోబర్ 29: ధర్మోరా గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి, పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా ఉంటామని పేర్కొంటూ గ్రామస్తులు ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు, బ్రిడ్జి, బీటీరోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం.. ఇలా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల రాజేశ్వర్, సుధాకర్, దుగ్గెన రాజేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘ సభ్యుల తీర్మానం..

ముప్కాల్ అక్టోబర్ 29: మంత్రి వేములకు సంపూర్ణ మద్దతు పలుకుతూ మండల కేంద్రానికి చెందిన వడ్డెర సంఘంలోని 98 కుటుంబాలు ఏకగ్రీవ తీర్మానం చేశాయి. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్‌రెడ్డి వెన్నంటి ఉంటామని పేర్కొన్నారు.

## జీవన్‌రెడ్డి సమక్షంలో..

ఆర్మూర్, అక్టోబర్29: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం నందిపేట మండలం శాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ఆర్మూర్, పెర్కిట్ ముస్లిం యువకులు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, పండిత్ ప్రేమ్, జన్నపల్లి రంజిత్ పాల్గొన్నారు.

## మాక్లూర్ మండలంలో..

మాక్లూర్, అక్టోబర్ 29: మండలంలోని మాందాపూర్, వల్లభాపూర్, మధన్‌పల్లి, మెట్‌పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో శనివారం రాత్రి బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల వైస్‌చైర్మన్ గడ్డం గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంచందర్‌నాయక్, పెంటయ్య, వల్లభాపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్, వంజరి సాయిలు, మాందాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు దిలీప్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో అమ్రాద్ విండో చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ మహేశ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శంకర్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

ఇందల్వాయి, అక్టోబర్ 29 : మండలంలోని చాంద్రాయన్‌పల్లి, డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ పద్మశాలీ సంఘ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన పత్రాన్ని డిచ్‌పల్లిలోని ఎస్‌ఎల్‌జీ గార్డెన్‌లో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా చాంద్రాయన్‌పల్లి గ్రామసంఘ సభ్యుడు గంగదాస్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మరోసారి పార్టీని గెలిపించుకునేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘ రూరల్ కన్వీనర్ చిలువేరి గంగదాస్, సభ్యులు శక్కరికొండ కృష్ణ, భవానీ నర్సయ్యతో పాటు రెండు గ్రామాల పద్మశాలీ సంఘ సభ్యులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన బెంగాలీ స్వర్ణకారులు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 29 : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో 200 మంది బెంగాలీ స్వర్ణకారులు బీఆర్‌ఎస్‌లో చేరారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, బాలాదాస్ బెంగాలీ, షరీఫ్ బెంగాలీ, బబ్లూసింగ్ బెంగాలీ, రాకేశ్ బెంగాలీ, పసంగి బెంగాలీ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 50 మంది చేరిక..

సిరికొండ, అక్టోబర్ 29 : మండలంలోని పందిమడుగు, దూప్యాతండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు దాదాపు 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి డిచ్‌పల్లిలో బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాన్ సింగ్, మాజీ సర్పంచ్ ఎంజీ నాయక్, మహేందర్, మదన్, రాజు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల బైక్ ర్యాలీ


బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

భీమ్‌గల్,అక్టోబర్ 29: భీమ్‌గల్ మండల బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం మండలంలోని లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి గుడి వద్ద నిర్వహించారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, వీపీఆర్ సైనిక్ టీం సభ్యులు సుమారు రెండువేల మంది వెయ్యికి పైగా మోటర్ సైకిళ్లపై భీమ్‌గల్ సబ్‌స్టేషన్ నుంచి లింబాద్రి గుట్ట వరకు భారీ ర్యాలీ నిర్వహించి మంత్రి వేములకు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్, ఎంపీపీ మహేశ్, జడ్పీటీసీ రవి, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుణ్‌వీర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు నర్సయ్య, వెంకటేశ్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పసుల ముత్తెన్న, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మొయిజ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు శర్మానాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గామశాఖ అధ్యక్షులు నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇద్దరి మృతి

డిచ్‌పల్లి, అక్టోబర్ 29 : మండలంలోని ధర్మారం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతిచెందినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన కాల బాలాజీ (29), కొప్పుల సుమలత అలియాస్ జ్యోతి (22) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుకనుంచి కారు ఢీకొట్టిందని చెప్పారు. ఈ ఘటనలో బాలాజీ అక్కడికక్కడే మృతిచెందగా, సుమలత జిల్లా కేంద్ర ప్రభుత్వం దవాఖానలో చికిత్స పొందుతూ మరణించినట్లు వివరించారు. మృతుడి తల్లి సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

## భార్యపై అనుమానంతో హత్య


వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ, సీఐ

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 29: ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యపై అనుమానం పెట్టుకున్న భర్త.. గొంతు నులిమి హత్య చేశాడు. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం క్యాంపు గ్రామానికి చెందిన ప్రీతి(26)ని ఆరేండ్ల క్రితం బోధన్ మండలానికి చెందిన పంచల్ ప్రవీణ్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం వారు నగరంలోని సూర్యానగర్ కాలనీలో ఉంటున్నారు. వారికి ఐదేండ్ల కూతురు ఉంది. ప్రవీణ్‌కు భార్యపై అనుమానం పెరగడంతో తరుచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శనివారం రాత్రి ప్రీతిని ప్రవీణ్ కొట్టి గొంతు నులిమి హత్య చేశాడు. మృతురాలి అమ్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ కిరణ్ కుమార్, నగర సీఐ నరహరి, ఫోర్త్ టౌన్ ఎస్సై సంజీవ్ పరిశీలించారు.

## రైలులో తరలిస్తున్న 8 కేజీల గంజాయి పట్టివేత


గంజాయి పట్టుకున్న రైల్వే పోలీస్ బృందం

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 29: నగరంలోని రైల్వే పోలీసులు, ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో విశాఖ-నాందేడ్ ట్రైన్‌లో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. జనరల్ కోచ్‌లో ఓ వ్యక్తికి చెందిన బ్యాగ్‌లో 7.750 కేజీల గంజాయి లభ్యమైందని రైల్వే ఎస్సై తాహూ నాయక్ తెలిపారు. గంజాయి విలువ రూ. లక్షా 93వేలు ఉంటుందని వెల్లడించారు. సీజ్ చేసిన గంజాయిని ఎక్సైజ్ అధికారులకు అప్పగించిన్నట్లు చెప్పారు.

## కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగంచేసుకోవాలి



ఖలీల్‌వాడి,అక్టోబర్ 29: మోపాల్ మండలం బోర్గాం (పీ) ఠానా కుర్దులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, డీఎస్‌వో చంద్రప్రకాశ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మద్దతు ధరతో వడ్లు కొంటున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన


మాట్లాడుతున్న సినీ నిర్మాత దిల్‌రాజు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 29 : మోపాల్ మండలం నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల క్షేత్రంలో ప్రకృతి సాగుద్వారా పండించిన ఉత్పత్తులతో జిల్లా వైద్య బృందానికి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు ఆదివారం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. దిల్‌రాజు మాట్లాడుతూ.. రైతులు ప్రకృతిసేద్యానికి అధ్యాత్మికతను జోడించి ప్రతి ధాన్యపు గింజనూ ఔషధ తుల్యంగా మార్చారని తెలిపారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు నీలిరాంచందర్ మాట్లాడుతూ.. సగం రోగాలకు కారణం కెమికల్స్‌తో పండించిన పంటలేనని తెలిపారు. ఐఎంఏ జిల్లా సెక్రటరీ జల్ది తిరుపతిరావు నర్సింగ్‌పల్లి ఆలయ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ఎంతో నిష్టగా చేస్తున్నారన్నారు. మంచి ఆహారమే ఔషధమని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు విజయరాం అన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, వైద్యులు, రైతులు పాల్గొన్నారు.